08-09-2020 ఉదయము : మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనము

" మధురమైన పిల్లలూ -మీ గుండె (హృదయము) పై చేయి వేసుకుని, బాబా ఏదైతే వినిపిస్తున్నారో, అది ఇంతకు ముందు మాకు తెలుసునా? అనిస్వయాన్ని ప్రశ్నించుకోండి. మీరు విన్నదానిని అర్థ యుక్తంగా తెలుసుకొని సంతోషంగా ఉండండి "

ప్రశ్న :- బ్రాహ్మణ ధర్మములో అన్నిటికంటే ఎక్కువ శక్తి ఉంది, అది ఏ శక్తి ? ఎలా ?

జవాబు :- శ్రీమతమనుసరించి విశ్వమంతటినీ సద్గతి చేయు శక్తి బ్రాహ్మణ ధర్మానికి మాత్రమే ఉంది. బ్రాహ్మణులే మొత్తం విశ్వాన్ని శాంతియుతంగా చేస్తారు. బ్రాహ్మణ కులభూషణులైన మీరు దేవతలకంటే ఉన్నతమైనవారు. మీకు తండ్రి ద్వారా ఈ శక్తి లభిస్తుంది. బ్రాహ్మణులైన మీరే తండ్రికి సహాయకారులుగా అవుతారు. అన్నింటికంటే గొప్ప బహుమతి మీకు మాత్రమే లభిస్తుంది. మీరు బ్రహ్మాండానికి, విశ్వానికి కూడా యజమానులుగా అవుతారు.



ధారణ కొరకు ముఖ్య సారము:

1. మాలో ఏ అవగుణము లేదు కదా? దేవతలెలా మధురంగా ఉన్నారో, అంత మధురంగా అయ్యానా? అని స్వయాన్ని పరిశీలించుకోవాలి.
2. తండ్రి ఇచ్చిన అత్యంత శ్రేష్ఠమైన మతమునునుసరిస్తూ మీ రాజధానిని స్థాపించుకోవాలి. సేవాధారులుగా అయ్యేందుకు సృష్టి ఆదిమధ్యాంతాల జ్ఞానము, స్వర్గము-నరకముల జ్ఞానము బుద్ధిలో తిప్పుతూ ఉండాలి.

వరదానము :- " శ్రేష్ఠ భావన ఆధారంతో అందరికి శాంతి, శక్తుల కిరణాలు ఇచ్చే విశ్వకళ్యాణకారి భవ "

ఎలాగైతే తండ్రి సంకల్పము లేక మాటలో, కనులలో సదా కళ్యాణ భావన లేక కామన ఉంటుందో, అలా పిల్లలైన మీ సంకల్పంలో విశ్వ కళ్యాణ భావన లేక కామన నిండి

ఉండాలి. ఏ పని చేస్తున్నా విశ్వములోని సర్వ ఆత్మలు ఎమర్జ్ అయి ఉండాలి. మాస్టర్ జ్ఞానసూర్యులుగా అయి శుభ భావన లేక శ్రేష్ఠ కామన ఆధారంతో శాంతి మరియు శక్తుల కిరణాలు ఇస్తూ ఉండండి. అప్పుడు మిమ్ములను విశ్వకళ్యాణకారులని అంటారు.



స్లోగన్ :- “ ‘ నేను, నాది ’ ఈ రెండే దేహాభిమానానికి ద్వారాలు,
ఇప్పుడు ఈ ద్వారాలను మూసేయండి ”

-: ఓంశాంతి :-